మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
సోమవారం, ఆగస్టు 10, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM



## వర్షాల కోసం తెలంగాణ సర్కార్
# మహా వరుణ యాగం

● కృష్ణమ్మ ఒడ్డున వరుణుడికి ఆహ్వానం

**హైదరాబాద్** :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కృష్ణానది తీరాన నాగార్జునసాగర్ లో మహా వరుణ యాగాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణా, గోదావరి నదులు జలకళతో పరవళ్లు తొక్కాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఈ యాగం నిర్వహిస్తోంది. వేకువ జామున నాలుగు గంటలకే మొదలైన మహా వరుణ యాగంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఆది పూజ నిర్వహించి యాగాన్ని ప్రారంభించారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో యాగ క్రతువు కొనసాగుతోంది. వేద పండితులు, 11 హోమ గుండాల్లో దేవతా ఆవాహనం చేసి వరుణ యాగాన్ని ప్రారంభించారు. తొలుత వేద పండితులు, రిత్వికులు మంత్రోచ్ఛారణల మధ్య విశ్వక్సేనుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాగం నిర్విఘ్నంగా సాగాలని విగ్నేశ్వరుడిని పూజించారు. యాగస్థలం, యజమానులు, పాల్గొనే ఋత్వికుల శుద్ధి చేసి పుణ్యాహ వాచనంతో యాగశాల ప్రవేశం చేశారు. పవిత్ర కృష్ణానది జలంతో కలశాలను ఏర్పాటు చేసి, వాటిలో దేవతా ఆవాహనం చేసి కలశ స్థాపన చేశారు.108 మంది రుత్వికులు.. 11 హోమగుండాలు.. యాగశాల అంతా ఆధ్యాత్మిక శోభతో నిర్విరామంగా కొనసాగుతోంది. వరుణుడి కరుణ కోసం రుత్వికులు వేద పండితులు చతుర్వేద వేద పారాయణాలు, లక్ష జపాలు పట్టిస్తున్నారు.


## హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా
# దేశభక్తి చాటాలి



**హైదరాబాద్, ఆగస్టు 10:** 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.(సోమవారం) తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామని.. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు.అలాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు. ఈ యాత్ర ఏ ఒక్క పార్టీకో, రాజకీయాలకో సంబంధించింది కాదని... భారతదేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, 'వికసిత భారత్' సంకల్పంతో చేపడుతున్న యాత్ర అని చెప్పారు. హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

## ఏఐతో వాతావరణ అంచనాలు - పాటించిన రైతులకు
# రూ.53 వేలు ఆదా

- తెలంగాణలో ఏఐ వినియోగం ద్వారా వచ్చిన ఫలితాలు
- ప్రపంచ బ్యాంకు వరల్డ్ డెవలప్‌మెంట్ నివేదిక- 2026



**హైదరాబాద్** :ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?(ఏఐ)ను వినియోగించి వాతావరణ అంచనాలు తెలంగాణలోని చిన్న రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూర్చాయని వరల్డ్? బ్యాంక్ నివేదిక వెల్లడించింది. ఏఐతో రూపొందించిన వాతావరణ సూచనలను ఉపయోగించి రైతులు వాతావరణ ముప్పులకు అనుగుణం గా తమ వ్యవసాయంలో రకరకాల విధానా లను మార్చుకోవడంతో ఒక్కో రైతుకు గరిష్ఠం గా 560 అమెరికా డాలర్ల (సుమారు రూ.53 వేల) వరకు నికరంగా ఆదా అయిందని ఈ రిపోర్టు తెలిపింది. ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసి న 'వరల్డ్ డెవలప్‌మెంట్ నివేదిక-2026 - ది ప్రామిస్ ఆఫ్ ఏఐ'లో తెలంగాణలో కృత్రిమ మేధ వినియోగం ద్వారా వచ్చిన ప్రస్తావించింది. మెదక్ జిల్లాల్లో 2025లో నిర్వహించిన అధ్యయ నం ఈ అంశాలను రిపోర్టులో పొందుపరిచింది.

## ప్రధాని మోదీ ప్రతిష్ఠ నాశనమైంది- అమిత్ షా
# రాజీనామా చేయాల్సిందే

● స్టూడెంట్స్‌పై లాఠీఛార్జ్‌పై రాహుల్ ఫైర్

● మోదీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ



**ఢిల్లీ** :ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. స్టూడెంట్స్‌పై లాఠీఛార్జ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠ నాశనమైందని ఆరోపించారు. దానిని తిరిగి పునర్నిర్మించలేరని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరే ఇతర అధికారులు గానీ వారి చర్యల పర్యవసానాల నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఓ జాతీయ వార్తాపత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ గాంధీ ఈ మేరకు మోదీ సర్కార్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు.

# హర్ ఘర్ తిరంగా'

● హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలి:

**హైదరాబాద్, ఆగస్టు 10 :** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ (సూచించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా బీజేపీ శ్రేణు లు కృషి చేయాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా అభి యాన్' కార్యక్రమాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఈరోజు (సోమవారం) ఎగురవేశారు. అనంతరం పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాకు బండి




సంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## మనిషికి 'ఆధార్' లాగే.. భూములకు కూడా
# 'భూధార్'



**హనుమకొండ, ఆగస్టు 10:** జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కోటి మందికిపైగా స్మార్ట్ రేషన్‌కార్డులు
# ఇవ్వబోతున్నాం



**సంగారెడ్డి, ఆగస్టు 10:** ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయను న్నారు. ఈ సందర్భంగా ఈరోజు (సోమవారం) తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియ ంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారె డ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న విషయమన్నారు.

## సుద్దాల చిన్నారి ప్రకృతి బ్లెస్సీ'కి హై రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం




**ప్రజావాణి (ఆగస్టు 10)**
రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాష్ కూతురు ,పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు గ్రహిత ప్రకృతి బ్లెస్సి (12) సం, బద్దెనపల్లి గురుకులంలో ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతుంది,పర్యావరణ పరిరక్షణ ప్రకృతి పచ్చదనం జీవకోటి మనుగడ అడవుల సంరక్షణ కోసం, తాను మూడు సంవత్సరాల వయసు నుండి , ప్రకృతిలో ఉన్న చెట్లు అడవులు బుట్టలు అంతరించిపోతే చనిపోతమనే భయంతో బాధ్యతగా, మూడు సంవత్సరాల వయస్సు నుండి పది సంవత్సరాల క్రితం నుండి, చెట్ల క్రింద రాలిన విత్తనాలను సేకరించి వాటిని మట్టితో కలిపి విత్తన బంతులుగాచేసి తన తండ్రి సహకారం డ్రోన్ల సహాయంతో , తెలంగాణ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అడవులలో ఇప్పటివరకు 2 లక్షల 65 వేల విత్తనాలు మరియు విత్తన బంతులను వేసింది తన తండ్రి ప్రకాష్ ద్వారా వేయించింది, ప్రకృతి బ్లెస్సి తాను మూడవ సంవత్సరం అతి చిన్న వయస్సు 2017 నుండి, ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు కలిగి ఉండి , ప్రాణం పోసే ప్రకృతికే ప్రాణం పోస్తూ , ప్రకృతి సంరక్షణ కోసం సాగుతున్న చిన్నారులలో ప్రపంచంలోనే మొట్టమొదటి చిన్నారి తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన , పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు గ్రహీత ప్రకృతి బ్లెస్సి అని గుర్తించి, , ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను,హై రేంజ్ వరల్డ్ రికార్డ్స్ బ్రాండ్ అంబాసిడర్, మరియు గ్రాండ్ మాస్టర్ ఎం. జయంత్ రెడ్డి , సీఈఓ సుమన్ పల్లె చేతులమీదుగా బేబీ ప్రకృతి బ్లెస్సీ కి గచ్చిబౌలి ఇందూర్ స్టేడియం హైదరాబాద్ లో జరిగిన గిన్నిస్ బుక్ రికార్డు వేదికపై ఆదివారం 'హై రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ను అందజేశారు.చిన్నారి ప్రకృతి బ్లెస్సి మాట్లాడుతూ ఇంత గొప్ప అవార్డులు రికార్డులు నాకు రావడం ప్రకృతి సంరక్షణ కోసం ఇంకా బాధ్యతను తెచ్చి పెట్టాయని ప్రతి ఒక్కరు ప్రకృతి సంరక్షణ కోసం సాగితేనే భావితరాలకు జీవకోటికి మనుగడ ఉంటుందని తెలిపింది. నా కృషిని గుర్తించి నాకు ఇంత గొప్ప ఐరెంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును ఇచ్చిన వరల్డ్ బుక్ టీంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపింది. ఐరెంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును పొందిన ప్రకృతి బ్లెస్సి నీ బద్దెనపల్లి గురుకుల ప్రిన్సిపాల్ పద్మ గారు, మరియు సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, కొనరావుపేట మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లన్న గారు ఫోన్ ద్వారా గ్రామానికి ఎంతో గర్వకారణం అని అభినందనలు తెలిపారు.

## కళతో చిన్నారుల భవితకు బాటలు – హైదరాబాద్‌లో 'పరోపకార్ 2026' ఆర్ట్ ఎగ్జిబిషన్



**హైదరాబాద్:** మాతామహుల చిత్రకళను, సామాజిక బాధ్యతను ఒకే వేదికపైకి తీసుకొస్తూ హైదరాబాద్ నగరం మరో అద్భుతమైన సాంస్కృతిక ఘట్టానికి వేదిక కాబోతోంది. "కళ కేవలం గోడలను అలంకరించడానికే కాదు ఒక చిన్నారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కూడా" అనే బృహత్తర ఆశయంతో 'పరోపకార్ 2026' పేరుతో ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్ సిద్ధమైంది.
హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్?లోని 'స్పిరిట్ కనెక్ట్' వేదికగా ఆగస్టు 15, 16 తేదీల్లో (ఉదయం 10:00 నుంచి రాత్రి 8:00 వరకు) ఈ ప్రదర్శన జరగనుంది. ఆర్ట్ కనెక్ట్ భాగస్వామ్యంతో ప్రముఖ క్యూరేటర్ సుష్మ తోట ఈ వేడుకను నిర్వహిస్తున్నారు.ఆర్ట్ ద్వారా అక్షర ప్రదానం : ఈ ఎగ్జిబిషన్‌లో సేకరించిన ప్రతి రూపాయి నుంచి వచ్చే 100 శాతం నిధులను 'నచికేత తపోవన్' ద్వారా పేద పిల్లల విద్యార్జనకు వెచ్చించనున్నారు. పరోపకార్ ద్వారా ఒక కళాఖండాన్ని మీ ఇంటికి తీసుకెళ్తే, ఒక చిన్నారిని బడికి పంపినట్లే అని క్యూరేటర్ సుష్మ తోట పేర్కొన్నారు. కళ మన జీవితాలను సమృద్ధి చేయడమే కాదు, ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపగలదని అన్నారు.ప్రదర్శనలో ప్రముఖుల కళాఖండాలు: భారతీయ చిత్రకళా రంగంలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయిన దిగ్గజాల ఆర్టిస్ట్-అప్రూవ్డ్ ప్రింట్లు, సెరిగ్రాఫ్‌లు, సెరామిక్స్, శిల్పాలు ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఎమ్.ఎఫ్.హుస్సేన్, ఎస్.హెచ్. రాజా, అక్బర్ పదమ్సీ, క్రిషన్ ఖన్నా, తోట వైకుంఠం, సీమా కోహ్లీ, తదితరులకు సంబంధించిన చిత్రాలను 3,000 మందికి పైగా గ్రామీణ పిల్లలకు మహదవకాశం : ఈ ఏడాది సేకరించే నిధులతో 'నచికేత తపోవన్' కొడ్గల్ క్యాంపస్‌లో సరికొత్త సదుపాయాలను నిర్మించనున్నారు. దీనిలో భాగంగా వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు, సైన్స్ ప్రయోగాత్మక ల్యాబ్‌లు, అధునాతన లైబ్రరీ అందుబాటులో ఉన్నాయి. ఈ విస్తరణ ద్వారా ప్రస్తుతం చదువుకుంటున్న 300 మంది పిల్లలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 3,000 నుంచి 4,000 మంది పిల్లలకు మెరుగైన విద్యా అవకాశాలు లభించనున్నాయి.కళ, సామాజిక దృక్పథాల కలయిక : ప్రముఖ చిత్రకారుడు తోట వైకుంఠం గారి కళాత్మక వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న సుష్మ వ్యాపార వేత్తగా తనదైన ముద్ర వేశారు. నచికేత తపోవన్‌తో దాదాపు 15 ఏళ్లుగా ఉన్న అనుబంధంతో ఆమె ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దారు. ఈ ప్రదర్శనకు ఇండియా ఫైన్ ఆర్ట్ గ్యాలరీ (ముంబయి), ఆర్చర్ గ్యాలరీ, నామ్‌టెక్ ఫైన్ ఆర్ట్, తోట వైకుంఠం ఫౌండేషన్‌లు సహకారం అందిస్తున్నాయి.పిల్లల భవిష్యత్తుకు బాటలు : ఈ ప్రదర్శనకు మద్దతుగా నిలిచిన ముదిత ట్రైబ్ అండ్? ఆర్ట్ కనెక్ట్ ఫౌండర్ మిహీక దగ్గుబాటి ఈ సందర్భంగా మాట్లాడారు. సమాజ హితం కోసం ప్రజలను ఒకే వేదికపైకి తెచ్చినప్పుడే కళకు నిజమైన శక్తి వస్తుందని ఆమే పేర్కొన్నారు. సృజనాత్మకత, రూపకల్పన, ఆలోచనలు ఒకే చోట కలిసే వేదికను నిర్మించడమే ఆర్ట్ కనెక్ట్ లక్ష్యమని అన్నారు. పరోపకార్‌కు ఆప్రదర్శనకు ఇండియా ఫైన్ ఆర్ట్ గ్యాలరీ (ముంబయి), ఆర్చర్ గ్యాలరీ, నామ్‌టెక్ ఫైన్ ఆర్ట్, తోట తిథ్యమివ్వడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నందుకు సంతోషంగా ఉందని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు.
"మీరు పరోపకార్ ద్వారా ఒక కళాఖండాన్ని మీ ఇంటికి తీసుకెళ్తే, ఒక చిన్నారిని బడికి పంపినట్లే. కళ మన జీవితాలను సమృద్ధి చేయడమే కాదు, ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపగలదు." – సుష్మ తోట, క్యూరేటర్
ఈవెంట్ వివరాలు ఇలా :
**కార్యక్రమం : పరోపకార్ 2026 (ఆర్ట్ ఫర్ ఎడ్యుకేషన్)**
**తేదీలు : ఆగస్టు 15, 16**
**సమయం : ఉదయం 10:00 నుంచి రాత్రి 8:00 వరకు**
**వేదిక : స్పిరిట్ కనెక్ట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.**
**ప్రవేశం : ఉచితం (అందరికీ ఆహ్వానం)**

# చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని మత్స్యకారుడు మృతి






**ప్రజావాణి శాయంపేట** మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టులో జరిగింది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన పల్లె బోయిన బిక్షపతి ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో చలి వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు చేపలు పడుతూ ఉండగా చేపల కోసం వేసిన వలను తీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకొని నీటిలో పడిపోయి ఊపిరాడక మృతి చెందాడు తోటి మత్స్యకారులు మృతదేహాన్ని వెతికి తీశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు

# జిల్లా ఎస్టీ మోర్చాలో మూడవత్ శివులు నాయక్‌కు కీలక బాధ్యతలు

**- పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తా: మూడవత్ శివులు నాయక్**


భారతీయ జనతా పార్టీ (BJP)
గిరిజన (ST) మోర్చా మెదక్ జిల్లా, తెలంగాణ.
లావడియ రాములు నాయక్
అధ్యక్షులు, మెదక్ జిల్లా, సెల్ : 9347568774
BHARATIYA JA...
Girijana (ST) Morcha Medak
ఇ.నెం. 3-43, గ్రామం తుల్జారాంపేట్, మండలం నర్సాపూర్,
జిల్లా మెదక్, తెలంగాణ - 502 313.
Email : ramulunayak1979@gmail.com
Date : 10-08-2026
Ref. :
శ్రీ మూడవత్ శివుల నాయక్ S/o
DJ Naresh Nayak
August 10, 2026 at 2:50 PM



**మెదక్:** భారతీయ జనతా పార్టీ అనుబంధ ఎస్టీ మోర్చాలో మూడవత్ శివులు నాయక్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీ మోర్చా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎస్టీ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. కొత్త బాధ్యతలు చేపట్టిన మూడవత్ శివులు నాయక్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.మూడవత్ శివులు నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, విద్య, ఉపాధి, తాగునీరు, రహదారులు, గృహాలు, సాగునీరు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలతో చర్చిస్తామని మూడవత్ శివులు నాయక్ తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా అవసరమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తామని తెలిపారు.గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలను మరింత చురుగ్గా తయారు చేయడం, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, గిరిజన యువతలో రాజకీయ, సామాజిక అవగాహన పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించి ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేస్తామని తెలిపారు.
ఎస్టీ మోర్చా నాయకులు మాట్లాడుతూ మూడవత్ శివులు నాయక్‌కు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గిరిజన సమాజం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించాలని నాయకులు పేర్కొన్నారు. ఎస్టీ మోర్చా ద్వారా గిరిజన ప్రాంతాల్లో పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పడేలా కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మూడవత్ శివులు నాయక్‌ను ఎస్టీ మోర్చా నాయకులు, పార్టీ పదాధికారులు, మండల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, యువ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి పార్టీకి, గిరిజన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మూడవత్ శివులు నాయక్‌కు అభినందనలు తెలియజేశారు.

# ఫలించిన ప్రణయ్ కృషి అటహాసంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు

**ప్రజావాణి ఆగస్టు 10** కమలాపూర్ మండలం ఇందిరమ్మ ఇండ్ల డబుల్ బెడ్రూంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంతోషంతో లబ్ధిదారులు మంత్రులుగా ఎమ్మెల్సీలుగా వీపుగా ఉన్న చేయని పనిని చేసి చూపించిన ప్రణయ్ మంత్రులతో నిత్యం మాట్లాడుతూ వాటి అభివృద్ధికి నిధులు కేటాయించేలా మంత్రులను ఒప్పించిన ప్రణయ్ త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు నియోజకవర్గానికి మరికొన్ని ఇండ్లు అభివృద్ధి నిధుల కేటాయించాలని మంత్రులను కోరిన హుజరాబాద్ ఇన్చార్జి వోడితెల ప్రణయ్ గడిచిన ఐదేళ్లలో హుజురాబాద్ ప్రాంతానికి మంత్రిగా శాసన మండలి సభ్యునిగా ప్రభుత్వ వీపుగా ఉన్న కూడా పేదలకు ఇండ్లు పంపిణీ విషయంలో చేయలేని పనిని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇండ్ల పట్టాలు ఇప్పించి చేసి చూపించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితెల ప్రణయ్ బాబు కమలాపూర్ మండలంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సొంతింటి కల కోసం సోమవారం రోజున రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల



పట్టాలను అందజేశారు ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పార్టీ జెండా గద్దెను పార్టీ పథకాన్ని వారు ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఏడాదిలోనే రాష్ట్రంలో గుడిసెలు లేని ఇల్లు ఉండాలని లక్ష్యంతో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని వాటి నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది మరల మరో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు ఆనాడు ఐదేళ్ల అధికారంలో ఉండి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి ఎన్నికల సమయంలో డబుల్ హామీ ఇచ్చింది అది కలగానే బిఆర్ఎస్ పార్టీ మార్చాలని కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచే స్థితిలో లేరని దీన్ని బట్టి ఎన్నికల కోసం వాటిని మభ్య పెట్టారే తప్ప పేదల సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గడపకి సంక్షేమం ప్రతి ఇంటికి అభివృద్ధితో ముందుకు వెళ్తామని అన్ని వర్గాల వారికి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆదుకుంటుందని అన్నారు కులం మతం చూడకుండా అర్హులైన ప్రతి పేదింటి ఆడబిడ్డకు సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగినేని రాజేందర్రెడ్డి కూడా మాజీ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితెలా ప్రణయ్ ప్రభుత్వ అధికారులు కమలాపూర్ మండల సర్పంచులు ఉప సర్పంచులు మండల అధ్యక్షుడు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com